ప్రజాశక్తి

ఆదివారం 29 డిసెంబర్ 2024

5

అల్లూరి సీతారామరాజు

బోరు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-చింతపల్లి : స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి సొంత నిధులతో డంపింగ్ యార్డ్ లో బోరు ఏర్పాటుకు కషి చేశారని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత తెలిపారు. తాగునీటి బోరు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అనూష దేవి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో నీటి ఎద్దడి నివారణకు బోర్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పంచాయతీ గుమస్తా అంబేద్కర్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి, సర్పంచ్

దళారులను కాఫీ రైతులు నమ్మొద్దు

-జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్

కాఫీని పరిశీలిస్తున్న శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి -అనంతగిరి:కాఫీ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, జిసిసిలో అమ్ము కోవాలని జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సూచించారు. శనివారం మండలంలోని ఎగువ శోభ పంచాయతీ బీసుపురం, మర్దగూడ గ్రామాల్లో పర్యటించారు. రైతులతో సమావేశమై కాఫీ దిగుబడిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనులు పండిస్తున్న కాఫీ పంటలకు కచ్చితంగా గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. పార్చ్మెంట్ కేజీకి రూ. 320, చెర్రీ రూ.170, రోపేస్తా రూ.100 చెల్లిస్తామన్నారు. కాఫీ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అరకు కాపీని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాత్ర ఎంతో ఉందన్నారు. భవిష్యత్తులో రైతులు అందరూ కాఫీని వేసుకోవాలని, వారి అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.దళారులు కాఫీ రైతులకు మోసం చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కాఫీ కొనుగోలు ధ్యేయంగా పని చేస్తున్నామని, జిసిసి ఉద్యోగస్తులు కాఫీ రైతుల ఇంటికి వెళ్లి కొనుగోలు చేయాలని సూచించారు. కాఫీ అధిక కొనుగోలు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు.ప్రతి గ్రామంలో అవగాహన సదస్సు లు ఎర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, క్లస్టర్ ఇంచార్జీలు నిర్మల, జోగులు, యూనిట్ ఇంచార్జీ లు లక్ష్మణరావు, నరేంద్ర, దొన్ను, నాయకులు శివ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేపడుతున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ ప్రచార యాత్ర

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా ఆ సంఘం చేపడుతున్న ప్రచార యాత్ర శనివారం స్థానిక మండలంలో చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని కిలోగూడ ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాల, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల, బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.మహేశ్వరరావు, మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎస్ బాలకృష్ణ, రాజారావు, ఆ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -అనంతగిరి:యుటిఎఫ్ స్వర్ణ మహోత్సవ 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శనివారం మండల కేంద్ర బాలికల పాఠశాల 1లో యుటిఎఫ్ నేతలు పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. అల్లూరి జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి పుడిగి. దేముడు, ఉమ్మడి జిల్లా సహాధ్యక్షులు శెట్టి. రాంబాబు ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జనవరి 5. 6. 7. 8 .తేదీలలో రాష్ట్ర స్వర్ణస్వర్ణోత్సవ భారీ మహాసభలు జరుగునుయని తెలిపారు. ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లా యుటిఎఫ్ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి నరజి. మల్లేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు బి.సత్యనారాయణ పడాల్, మండల కమిటీ సభ్యులు బి విజయకుమార్, కె. రఘు, ఎస్ .రాజ్ కుమార్, అచ్చిబాబు, అనిత పడాల్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మండల యుటిఎఫ్ నాయకులు

వర్షాలకు దెబ్బతిన్న రాజ్మా పంటలను పరిశీలిస్తున్న అధికారులు

గిరిజన రైతులు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-సీలేరు

పంటల బీమా పొందడానికి గిరిజన రైతులు ఈ-క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి నందు, ఉద్యానవన శాఖ అధికారి రమేష్ అన్నారు. జీకే వీధి మండలం పి.కొత్తూరు, పెద్ద జడుమూరు గ్రామాల్లోని వర్షాలకు దెబ్బతిన్న రాజ్మా పంటలను శనివారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ- క్రాప్ నమోదు చేయించుకోవడానికి ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉందని చెప్పారు. రాజ్మా పంటలు వర్షానికి దెబ్బతిని మొలకెత్తాయని, రైతులకు తీవ్ర నష్టం కలిగిందని పేర్కొన్నారు. బీమా చేయించుకుంటే నష్టం జరిగిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏడిఏ కె.జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-సీలేరు : రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సీలేరు ఎస్సై కే.రవీంద్ర పిలుపునిచ్చారు. జీకే వీధి మండలం జల విద్యుత్ కేంద్రం సమీపంలో ఉన్న పార్వతీ నగర్‌లో శుక్ర, శనివారాల్లో గిరిజనులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఉన్న సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంజాయి అక్రమ రవాణా, సాగు చట్ట రీత్యా నేరమని, అటువంటి కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. యువత విద్య, క్రీడలపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని, సైబర్ నేరగాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రవీంద్ర

ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు: పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితుల భూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్, చింతూరు ఆర్ అండ్ ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల భూ సమస్యలు పరిష్కారం గూర్చి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చింతూరు డివిజన్లోని కూనవరం, చింతూరు, ఏటపాక, విఆర్ పురం మండలాలకు సంబంధించిన పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటు చేసే విధంగా వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూములను రైతులకు చూపించాలని సూచించారు. దేవీపట్నం మండలంలోని పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ కాలనీలకు సంబంధించిన బాధితులకు శ్మశాన వాటికలు ఉన్నదీ లేనిది గుర్తించి భూ సేకరణ చేయాలన్నారు. ఇందులో శ్మశాన వాటికల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా గిరిజనేత రులకు గోకవరంలో భూములు కేటాయింపు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్. కల్ప శ్రీ, ఆర్ అండ్ ఆర్ స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, చింతూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, వేదవల్లి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న ఆదివాసీ సంఘం మహిళలు

తాగునీటి సమస్యపై వినతి

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు:మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని ఉన్న మినుములుపుట్టు గ్రామంలో గత 15 రోజులుగా తాగునీటి సమస్య నెల కొందనీ, అధికారులు కనీసం స్పందించలేదని శనివారం ఆదివాసి మహిళా సంఘం (ఐద్వా) మండల అధ్యక్షురాలు సోనియా ఈశ్వరి ఆధ్వర్యంలో శనివారం మండల ఎంపీడీవో శ్రీ సాయి హర్షకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైపులైన్లు మరమ్మత్తులకు చేరాయన్నారు. పాత పైప్ లైన్లు లీకేజీ, మరమ్మలకు గురవడంతో జల్జీవన్ మిషన్ నిధులు కేటాయించి పనులు ప్రారంభించి అర్ధాంతంగా నిలుపుదల చేశారని తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో తాగునీరు అందక ఆదివాసులు అవస్థలను ఎదుర్కొంటున్నామన్నారు. పొలాల్లో నున్న ఊటగడ్డ నీరే గత్తైందన్నారు.గ్రామంలోని త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఖాళీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన మహిళా సంఘం మండల కార్యదర్శి విజయ, దసుధ మినుముల పుట్టు మహిళలు రోహిణి, మనీ, రాజేశ్వరి పాల్గొన్నారు.

హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

తూతూ మంత్రంగా మండల సమావేశం

-అధికారుల గైర్హాజరుపై సభ్యుల అసహనం

ప్రజాశక్తి -దుంబ్రిగుడ:మండల అభివృద్ధికి కొరకు మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం పై స్థానిక మండల ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. గ్రామాల ప్రగతి నివేదికతోపాటు, అభివృద్ధికి అజెండగా నిలిచే సమావేశంలో తూతూ మాత్రంగా అధికారులు హాజరవ్వడం సరికాదని ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. అధికారుల తీరులో మార్పు రాకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని ప్రజా ప్రతినిధులు హెచ్చరించారు. మండల అధికారిగా ఉన్న ఎంపీడీఓ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని పట్టుబడ్డారు. ఎంపీడీఓ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇదిలా ఉండగా మండల సర్వ సభ్య సమావేశమంటే గతంలో పత్రిక ప్రకటనలిచ్చి ప్రచారం చేసి సమావేశం నిర్వహించేవారు. దీంతో మండలంలోని గిరిజనులు సైతం తన గ్రామాల్లో నెలకొన్న మౌలిక సౌకర్యాలు ఎంతో కొంత పరిష్కారానికై సమావేశంలో చర్చ జరుగుతుందని ఎదురుచూసేవారు. దీంతో సమావేశం అంటే ఎంతో ఆసక్తిగా మండల గిరిజనులు ఎదురుచూసేవారు. శనివారం జరిగిన సమావేశంపై స్థానిక ఎంపీడీవో పత్రికలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడుగా సమావేశం నిర్వహించడంపై పలు పార్టీల నాయకుల్లో చర్చ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీలు ఆనందరావు, లలిత, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

డిఎం అం డ్ హెచ్ఒకు సామగ్రిని ఇస్తున్న సంస్థ నిర్వాహకులు

మెడికల్ సామగ్రి వితరణ

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమారిటన్స్ ఫర ది నేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో సుమారు 2.5 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన హెల్త్ కేర్ పరికరాలను అందజేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్జీవో సంస్థ మారుమూల గిరిజన ప్రాంత ప్రజల సౌకర్యార్థం నిధులను వెచ్చించి చేస్తున్న సేవలకు గాను అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో కాలానుగుణంగా వచ్చే వాతావరణ మార్పులతో అనారోగ్యం బారిన పడే పిల్లలకు బాగా ఉపయోగపడే పరికరాలను ఆసుపత్రికి అందించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమాంలో సంస్థ ఫౌండర్ రామ్ కుమార్, టీం సభ్యులు, దాతలు ఆరవి ప్రసాద్, వైద్యాధికారిణి రేఖ, సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

ముగిసిన మూడు రోజుల రిలే నిరాహార దీక్షలు

దుంబ్రిగుడలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ

గ్రామ ,వార్డు వాలంటీర్లను ప్రభుత్వం విధుల్లోకి తీసుకొని కొనసాగించే వరకు పోరాటం సాగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌బి పోతురాజు పిలుపునిచ్చారు. స్థానిక మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ జంక్షన్ వద్ద మండలంలోని గ్రామా వాలంటీర్లు రిలే దీక్ష చేపట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ 10వేలు వేతనం చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని బకాయి వేతనాలు చెల్లించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం వారికి రూ 5వేలు చెల్లించి వెట్టి చాకిరి చేయించుకోగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వారిని రెన్యువల్ చేసి విధుల్లో తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు బి విజయ్ కుమార్, నాయకులు ఎస్ నాగేశ్వరరావు, కామరాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చింతపల్లి : కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వాలంటీర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. మూడవ రోజు చింతపల్లిలో దీక్షలను వాలంటీర్లు కొనసాగించారు. వాలంటీర్లతో కలిసి మోకాలు మీద అర్ధనగ్న దీక్ష నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలలో కూటమి చంద్రబాబు ఒక మాట, అధికారంలో వచ్చాక మరో మాట మాట్లాడటం సరికాదన్నారు. వాలంటీర్లకు 5 వేలు చాలదు, అధికారంలోకి వస్తే 10 వేలు ఇస్తామన్న చంద్రబాబు నోరెత్తక పోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఏడు నెలల వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జికెవిది కొయ్యూరు మూడు మండలాల కన్వీనర్ వేములపూడి పరమేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్, వాలంటీర్ల సంఘం ప్రతినిధులు విజయ్, సింహాచలం, కొండబాబు, మరియమ్మ, బాలకృష్ణ, రమ్య శిరీష, వెంకట్రావు పాల్గొన్నారు.

జి.మాడుగుల : గ్రామ వాలంటీర్‌లను విధుల్లో తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గ్రామ వాలంటీర్ యూనియన్ (సిఐటియు) మండల కేంద్రంలో రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, మండల కార్యధర్శి జె. దీనబందు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హాయంలో అతితక్కువ వేతనం ఐదువేల రూపాయలు తీసుకుంటూనే ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పనిచేసారన్నారు. కరోన వంటి విపత్కర పరిస్థితులలో ప్రాణాలు తెగించి సేవలు అందించారన్నారు. ఇంత సేవలు చేసినా వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించక పోవడం సరికాదన్నారు. మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు ఎస్ రామక్రిష్ణ, ఎంపిటిసి సన్యాసి దొర, చిన్నారావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ యూనియన్ మండల అధ్యక్షులు సోభన్ బాబు, కార్యధర్శి సీదరి చిన్నారావు, నాయకులు తిరుపతి రావు, చంటిబాబు, కొండబాబు, వెంకట్, రఘురామచారి, అప్పారావు, సింహాచలం, సతీష్, దేవుడమ్మ పాల్గొన్నారు.

చింతపల్లిలో అర్ధనగ్నంగా మోకాళ్లపై నిరసన తెలుపుతున్న వాలంటీర్లు

జి.మాడుగులతో భిక్షాటన

పెదబయలు : మండల కేంద్రంలో వాలంటర్లు యూనియన్ అనుబంధం (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగాయి. వాలంటర్లు భారీగా ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ చేస్తూ స్థానిక ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబు మాట్లాడుతూ,సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన సిఎం చంద్రబాబు, కూటమి నేతలు మాట తప్పడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన్ ధర్మాన్న పడాల్, జె.సునీల్ కుమార్ మద్దతు తెలిపారు. సిఐటియు నేతలు ఎం తాతబాబు, బంగారు పడాల్, కృష్ణారావు సిహెచ్ ప్రవీణ్ కుమార్, రాజు, దిలీప్ పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు : మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కుడలి వద్ద శనివారం గ్రామ వాలంటీర్ల నిరాహార దీక్ష మూడవ రోజు సిఐటియు మండల కార్యదర్శి శంకర్రావు ఆధ్వర్యంలో గ్రామ వాలంటరీల మండల అధ్యక్షులు దేవ అధ్యక్షతన కొనసాగింది. నాలుగు రోడ్ల కూడలి నుండి తహసిల్దార్ కార్యాలయ వరకు నినాదాలతో ర్యాలీ చేపట్టి ఎంపీడీవో శ్రీ హర్ష సాయికు వినతి పత్రాన్ని సమర్పించారు. వారపు సంతలో వాలంటరీలు భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ, వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన మహిళ సంఘం మండలాధ్యక్షులు ఈశ్వరి, కార్యదర్శి విజయ నారాయణ పాల్గొన్నారు.

సీలేరు : వాలంటీర్లను రెన్యువల్ చేసి, రూ.10వేలు గౌరవ వేతనం తక్షణమే చెల్లించాలని సిఐటియు అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. జీకే వీధి మండల కేంద్రంలో శనివారం వాలంటీర్లు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ల యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ముక్కల గిరి, పాంగి కృష్ణ, ఉపాధ్యక్షుడు మట్టడం బాలు, ఆనందు, చంటిబాబు, గమ్మెల భాస్కరరావు, మురళి, అబ్బాయిదొర, మచ్చల ఈశ్వరరావు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులో భారీ ఎత్తున ఆందోళన

చింతూరు ఐటిడిఎ ఎదుట ధర్నా అనంతరం వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఐటిడిఎ ఎదుట ధర్నా

- దీక్షలకు సిపిఎం ప్రజాప్రతినిధుల మద్దతు

చింతూరు : వాలంటీర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన ఐటిడిఎ ఎదుట మూడు రోజుల పాటు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు ముగింపు సందర్భంగా ఐటీడీఏ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎఎస్‌ఆర్ రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ పదో తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన వారు వాలంటీర్లుగా రూ.5వేలు గౌరవ వేతనానికి పని చేయడానికి లక్షలాదిమంది సిద్ధపడ్డారంటే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఏ స్థాయిలో ఉన్నదో ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం వాలంటీర్లకు వేతనాలు పెంచలేదన్నారు. రూ.10వేలు వేతనం చెల్లిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు, కూటమి నాయకులు వేతనాలు పెంచకపోగా అసలు వ్యవస్థే లేదంటూ వారిని విధుల్లోకి తీసుకోకుండా మోసం చేశారని విమర్శించారు. తక్షణమే వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్స్ కూడిన వినతిపత్రం ఐటిడిఎ ఎస్‌ఓకి అందజేశారు.

ఇది ఇలా ఉండగా, చింతూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల వాలంటీర్లు ఐటిడిఎ ఎదుట చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్షలకు పలువురు సిపిఎం ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలియజేశారు. శనివారం నాటి దీక్షలను విఆర్.పురం ఎంపీపీ కారం లక్ష్మి, శ్రీరామగిరి సర్పంచ్, ఎపి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వాలంటీర్ల చేత బలవంతంగా రాజీనామాలు చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూనవరం మండలం పెద్దఆర్కూర్ సర్పంచ్ మడక నాగమణి దీక్షలకు మద్దతు తెలిపి మాట్లాడారు. వాలంటీర్లు చేస్తున్న పోరాటానికి ప్రజాప్రతినిధులుగా తాము అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పోడియం లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు బీరబోయిన దిలీప్, మొత్తం రాజయ్య, కారం సుబ్బారావు, గ్రామ/వార్డు వాలంటీర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోడియం జానీ, యూనియన్ నాలుగు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, రామ్‌రెడ్డి, ప్రసాద్, దుర్గారావు, కుమార్, నాగరాజ్, జనార్దన్ రెడ్డి, పద్మావతి, శాంతి, కుమారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద బయలులో ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న వాలంటీర్లు, సిఐటియు నేతలు

సిమెంట్ బెంచీల వితరణ

బెంచీలను ఇస్తున్న దాతలు

ప్రజాశక్తి-చింతపల్లి : తహశీల్దార్ కార్యాలయంలో సుమారు 30 ఏళ్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) గా విధులు నిర్వర్తించి, మైదాన ప్రాంతానికి బదిలీ పై వెళ్లి అనారోగ్య సమస్యల కారణంగా మృతి చెందిన తండ్రి మడగల ఆనందరావు జ్ఞాపకార్థకంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం, చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణం, ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ అవరణంలో 5 సిమెంట్ బెంచీలు కుమార్తె మడగల జ్యోతి, అల్లుడు నమ్మి సూర్యనారాయణ ఆర్థిక సహకారంతో స్థానిక సర్పంచ్ దురియ పుష్పలత సమక్షంలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమార్తె జ్యోతి మాట్లాడుతూ, చింతపల్లి తహశీల్దార్ కార్యాలయంలో సుమారు 30 ఏళ్లు ఆర్ఐగా విధులు నిర్వహించి చింతపల్లి ప్రాంత ప్రజలకు సుపరిచితుడు అయ్యాడన్నారు. ఈ ప్రాంతంలో గుర్తుండిపోయేలా ఉండేందుకు ఆయన జ్ఞాపకార్థకంగా సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కోటేశ్వరరావు, ఆనందరావు పాల్గొన్నారు.

సమర్థవంతమైన పోలీసింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విఎంఆర్‌డిఎ చిల్డ్రన్ ఎరీనాలో యాన్యువల్ క్రైమ్ రివ్యూను విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి శనివారం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని కమిషనర్‌తో పాటూ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, నగర పోలీసు అధికారులకు సమర్థవంతముగా పోలీసింగ్ చేయడానికి అవసరమైన విధానాలను తెలిపారు. అనంతరం సంవత్సర కాలంలో నగరంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్‌లపై ఆయా అధికారులతో విశ్లేషణ జరిపారు. రాబోవు సంవత్సరం చేయాల్సిన తీసుకోవలసిన చర్యలను వివరించారు.

ఎస్‌హెచ్‌జి మేళాకు స్పందన

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఎంవిపి కాలనీ ఎఎస్.రాజా కాలేజీ క్రీడా మైదానంలో సంజ ఉత్సవ్ ఎస్‌హెచ్‌జి మేళాకు విశేష స్పందన లభించిందని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ శనివారం తెలిపారు. ఇప్పటివరకు 40 వేల మంది మేళాను సందర్శించారని, దాదాపు రూ.40 లక్షల వరకు వ్యాపారాలు జరిగినట్లు తెలిపారు. ఆదివారం ముగింపు సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళా సంఘాలు, ప్రజలు పాల్గొని స్వయం సహాయక సంఘాల వారికి చేయూతనివ్వాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

సిపిఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి -మధురవాడ : 99 సంవత్సరాలు పూర్తిచేసుకుని 100వ ఏటలోకి అడుగిడుతున్న సందర్భంగా సిపిఐ శతవార్షికోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం జివిఎంసి ఐదో వార్డు శివశక్తి నగర్ ఏరియాలో సిపిఐ జెండాను సీనియర్ నాయకులు బి. కేశవయ్య ఎగరవేశారు. వందేళ్లుగా పేద ప్రజలు, కార్మికుల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ మధురవాడ ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ, నాయకులు ఎంఎ.బేగం, ఎం.సన్నిపాత్రుడు బి.ప్రసాద్, బి.నారాయణమ్మ, అన్నాజీరావు, ఫాతిమా పాల్గొన్నారు

పెద్దిపాలెంలో సామాజిక తనిఖీ గ్రామసభ

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని పెద్దిపాలెం గ్రామంలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామ సభ నిర్వహించారు.పంచాయతీ పరిధిలో చేపట్టిన పనులపై ఆరా తీశారు.నిధుల వినియోగంతో పాటు పనుల్లో పారదర్శకతకు ఏటా సామాజిక తనిఖీలు చేస్తుంటారని, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఇసి ఎ. తిరుమలరావు, టిఎ ఒ.సత్య, ఫీల్డ్ అసిస్టెంట్ పల్లి శివ, డిఆర్‌పి బి.రాజు పంచాయతీ ఇంజనీర్ నాగరాజు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలి

కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

కెజిబివి నూతన అధ్యాపకులకు నియామక పత్రాల అందజేత

నియామక పత్రాలు ఇస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-పాడేరు: అంకిత భావంతో విద్యా బోధన గావించాలని కెజిబివి నూతన అధ్యాపకులకు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన 42 మంది బోధన, బోధనేతర సిబ్బందికి నియామక పత్రాలను కలెక్టర్ తన చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంపికైన సిబ్బంది వారు పని చేస్తున్న గ్రామాల్లోనే నివాసం ఉండాలని, అనేక పాఠశాలలలో విద్యార్థులకు కనీసం రాయడం, చదవటం కూడా రాదని, అన్ని పాఠశాలల్లో బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను గుర్తించడం జరిగిందని, అటువంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అత్యంత పారదర్శకంగా నియామకాలు చేపట్టడం జరిగిందని స్పష్టం చేసారు. ఉపాధ్యాయులలో నాయకత్వ లక్షణాలు మెరుగుకు అవసరమైన శిక్షణలు అందజేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి జి.సూర్యకుమారి, నూతన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్

పాడేరు : వివిధ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ముచ్చటించారు. స్థానిక శ్రీకృష్ణాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలికలు, దిగు మొదాపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల బాలురతో భేటీ అయ్యారు. విద్యార్థుల కుటుంబ నేపథ్యాలు, పరిస్థితులు తల్లిదండ్రులు వృత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, అందుకు అనుగుణంగా ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని హితబోధ చేసారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఉన్నతంగా చదువుకోవాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ పరీక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహిస్తున్న పరీక్షలు గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువు పైన ప్రత్యేక శ్రద్ధతో దృష్టి పెట్టాలని, కెరీర్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, అనుమానాలను తీరుస్తానని వారికి చెప్పారు.

నావికా దళ విన్యాసాల రిహార్సల్ అదుర్స్!

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : తూర్పు నావికాదళం ఏటా నిర్వహించే నేవీ డే వేడుకలను ఈ ఏడాది డిసెంబర్ 4న పూరీ వేదికగా నిర్వహించారు. విశాఖ వాసుల అభ్యర్థనల మేరకు 2025 జనవరి 4 విశాఖలో నేవీ డే వేడుకలను మరో సారి నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం నుంచి ఆర్కే బీచ్ వద్ద నావికాదళ విన్యాసాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు జరిగిన విన్యాసాల్లో తూర్పు నావికాదళానికి చెందిన హాక్ యుద్ధ విమానాలు, చేతక్ హెలికాప్టర్లు, యుద్ధనౌకలు, సబ్ మెరైన్లు పాల్గొన్నాయి. ఈ విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఆదివారం కూడా ఈ రిహార్సల్ నిర్వహిస్తారు. జనవరి 2న ఆపరేషనల్ డెమో, జనవరి 4, సాయంత్రం 4 గంటల నుండి ఫైనల్ ఆపరేషనల్ డెమో ఉంటాయి. జనవరి 4వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

మాట్లాడుతున్న జెడ్‌పిటిసి గంగరాజు

ప్రజాశక్తి అనంతగిరి: బాల్య వివాహాలు, మహిళలపై జరుగుతున్న అగత్యాలు, దాడులు వరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా మహిళా అభివద్ధి శిశు సంక్షేమ సాధికారత అధికారిణి ఎం సూర్యలక్ష్మి కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ సంతోషకుమారి ఆద్వర్యన కిశోరి వికాసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా స్థానిక జెడ్పిటిసి దీసరి. గంగరాజు, ఎంపీపీ శెట్టి నీలవేణి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సచివాలయం, ఐసిడిఎస్. శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యలక్ష్మి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల. డివిజన్, జిల్లా స్థాయిలలో కిశోర్ వికాసం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు.

జెడ్పిటిసి, ఎంపీపీలు మాట్లాడుతూ మండలంలోని చిన్న వయసులోని బాల్య వివాహాలు జరుగుతున్నాయని, ఎక్కువమంది విద్యకు దూరమవుతున్నారన్నారు. సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడంతోనే ఎక్కువమంది రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. ముఖ్యముగా గర్భిణీలు, బాలింతలు, పుట్టే బిడ్డల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో. మొస్య, ఎంపిటిసి. శకుంతల, సూపర్వైజర్ శాంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎటి కాలేజీ పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : విశాఖ నగరంలో మొట్టమొదటి ప్రైవేట్ పాఠశాల అయిన అన్నపూర్ణేశ్వరి ట్యుటోరియల్ కాలేజ్ 1998 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక శనివారం బీచ్ రోడ్‌లోని పార్క్ హోటల్‌లో నిర్వహించారు. ఎటి.కాలేజీ పూర్వ విద్యార్థి, ఐసిఎంఆర్ శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాలేజీ పూర్వ విద్యార్థి, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బేదాళం అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వైస్ ప్రిన్సిపల్ దంపతులు ప్రసాద్ మాస్టారు, ఇతర ఉపాధ్యాయులు వరలక్ష్మి, సుబ్బారావు, ఎస్.లక్ష్మి, బాలసత్యవతితో పాటు శాసనసభ్యులు బేదాళం అశోక్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని విశాఖపట్నం ఎంపీ ఎం.శ్రీభరత్ తెలిపారు. నగరంలోని 15, 16, 23 వార్డుల్లో శనివారం ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సుల్లో తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు.

విజయవంతంగా ఐటిడిసి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఐటిడిసి-2024 పేరిట అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్) సారథ్యంలో రెండు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ సంప్రదాయ నృత్య సమ్మేళనం రెండో రోజైన శనివారం విజయవంతంగా కొనసాగింది. రెండో రోజు ఉత్సవాలను జాతీయ అంతర్జాతీయ నృత్యోత్సవ నిర్వహణా నిపుణులు సాయి వెంకటేష్, జగబంధు జెనా, కాశ్మీరా త్రివేదీ, డాక్టర్ కళాకృష్ణ, డాక్టర్ కేశవరాజు బాలకృష్ణన్, డాక్టర్ పి.రమాదేవి, ప్రారంభిచారు. అనంతరం ఆడిటోరియంలో నిర్వహించిన పోటీలకు డాక్టర్ సజని వల్లభనేని, కేశవరాజు బాలకృష్ణన్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రముఖ యువ కూచిపూడి నర్తకీమణులుగా పేరొందిన బత్తిన సిస్టర్స్ తేజశ్రీ, భాగ్యశ్రీ ఈ పోటీలకు నిర్వాహకులుగా వ్యవహరించారు. కూచిపూడి, భరతనాట్య రీతులలో సీనియర్, జూనియర్, గ్రూప్, సోలో విభాగాలలో నిర్వహించారు.

'గీతం' పూర్వ విద్యార్థుల సమ్మేళనం

'హోం కమింగ్' పేరిట ఘనంగా ఉత్సవాలు

గీతం కార్నివాల్‌కు హాజరౌతున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి -మధురవాడ : 'హోం కమింగ్' పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ప్రారంభించారు. దేశ విదేశాలలో స్థిరపడిన గీతం పూర్వ విద్యార్థులు పెద్దఎత్తున కార్నివాల్‌కు తరలి వచ్చారు. ఈ సందర్భంగా గీతం ప్రగతిని, భవిష్య ప్రణాళికలను వివరించారు. పూర్వ విద్యార్థులు గీతం ప్రగతిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం స్టూడెంట్ లైఫ్ డీన్ బాలాకుమార్, వివిధ కళాశాలల డీన్‌లు పాల్గొన్నారు.

ఈ ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రముఖ సంస్థలలో ప్రతిభను చాటుతూ కీలక స్థానాలకు ఎదిగిన పలువురు గీతం పూర్వ విద్యార్థులను అవార్డులతో సన్మానించారు. పారిశ్రామికవేత్తగా ఎదిగిన గీతం పూర్వవిద్యార్థి, గీతంకు విశిష్ఠ సేవలు అందించిన ఒ.నరేష్ కుమార్, పలాస ఎమ్మెల్యే గౌతు.శిరీష, ప్రముఖ ఎడోబ్ కంపెనీలో బిజినెస్ ఆపరేషన్స్‌లో డైరక్టర్‌గా వ్యవహరిస్తున్న జి.గిరీష్, డిజైన్ కన్సల్టెంట్ గా రాణిస్తున్న ఎమ్.అమిత్‌లకు విశిష్ట పురస్కారాలను అందజేశారు.

సమ్మేళనంలో భాగంగా విద్యార్థుల సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన, క్రీడా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గీతం పూర్వ విద్యార్థుల రాకతో ఇంజనీరింగ్, ఫార్మశీ, సైన్స్, మేనేజ్‌మెంట్, దంత వైద్య విభాగాలలో అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహ హాజరు కావడంతో గీతం ప్రాంగణంలో వినోదాన్ని పంచే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. మూడేళ్లుగా గీతం విశాఖ, హైదరాబాద్ ప్రాంగణాలలో క్రమం తప్పకుండా 'హోం కమింగ్' పేరిట నిర్వహిస్తున్నామని గీతం పూర్వ విద్యార్థుల సంఘం డిప్యూటీ డైరక్టర్ పి.నవీన్ తెలిపారు.

అవగాహనతోనే మహిళా చట్టాల సద్వినియోగం

ప్రజాశక్తి -ఆనందపురం : ఇంటా బయట మహిళలపై వేధింపులు, అకృత్యాల నుంచి రక్షణకు ఎన్నో చట్టాలున్నాయని, వాటిపై అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని భీమిలి కోర్టు న్యాయమూర్తి డి.సౌజన్య సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సౌజన్య మాట్లాడుతూ, మహిళలు మోసపోకూడదంటే రాజ్యాంగం వారికి కల్పించిన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అన్యాయం జరిగినప్పుడు న్యాయాన్ని ఆశ్రయించాలన్నారు.ఉచితంగా న్యాయ సలహాలు ఇచ్చి, చట్టపరమైన న్యాయం జరిగేలా సహాయపడేందుకు రాష్ట్ర, జిల్లాస్థాయిలో న్యాయాధికారుల సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా మహిళాచట్టాలపై సమగ్రంగా చైతన్యపరిచారు. ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి జయదేవి, సిడిపిఒ శ్రీదేవి, ప్యానల్ అడ్వకేట్స్ స్వర్ణ గౌరీ, రవిశంకర్, ఎపిఎం రత్నం, ఉమా జానకి పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో స్థానిక కోర్టు న్యాయమూర్తి సౌజన్య పాల్గొని,మహిళలకు రాజ్యాంగ పరంగా పొందుపర్చిన హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు.మహిళా కమిషన్ సభ్యులు జయశ్రీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జి జయదేవి, సిడిపిఒ ఎం.శ్రీదేవి, ఎంపిడిఒ ఎస్.హనుమంతరావు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

సీలేరులో మన్మోహన్‌సింగ్‌కు అఖిలపక్ష పార్టీల నేతల నివాళి

విఆర్.పురంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి -సీలేరు: మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు జీకే వీధి మండలం సీలేరులో పలు పార్టీలు, సంఘాల నాయకులు శనివారం ఘనంగా నివాళులర్పించారు. సీలేరులోని దుర్గాదేవి షెడ్‌లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీలేరు ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థను భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ గాడిలో పెట్టి మంచి వృద్ధి సాధించారని తెలిపారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని, దేశం మంచి నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి దుర్జు, ఉప సర్పంచ్ కే.వల్లి ప్రసాద్, కాంగ్రెస్, టిడిపి, జనసేన, వైసిపి నాయకులు కారే శ్రీనివాస్, వి.అప్పారావు, చీటీకేల రాము, బాలు, గణేష్, బుజ్జి, వెంకటరావు, సిఐటియు బ్రాంచ్ గౌరవాధ్యక్షులు ఎస్‌కే.సుభాన్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు బి.లక్ష్మణ్, విష్ణు కుమార్, గిరిజన సంఘం నాయకుడు మనోజ్, వ్యాపారులు, స్థానికులు పాల్గొన్నారు.

విఆర్.పురం : మండలంలోని విఆర్.పురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సయ్యద్, సర్పరాజు, లీల కృష్ణ మాట్లాడుతూడాక్టర్ మన్మోహన్ సింగ్ రెండు సార్లు ప్రధానిగా చేసి దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో కడుపు క్రాంతి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, అండిమేని లీలాకృష్ణ, నాగేంద్ర ప్రసాద్, కుంజా రమేష్, మడకం జానయ్య, తెలం సాయి బాబు, కుంజా దుర్గరావు, కారం దేవరాజు, కుంజ గాంధీ, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత

యుటిఎఫ్ విద్యా వైజ్ఞానిక ప్రచార యాత్రలో రాష్ట్ర కార్యదర్శులు మోహనరావు, శ్రీలక్ష్మి

తగరపువలసలో ప్రచారయాత్రను స్వాగతిస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి -తగరపువలస : విద్యారంగ పరిరక్షణ ప్రభుత్వ భాధ్యత అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహనరావు, వి శ్రీలక్ష్మి స్పష్టం చేశారు. యుటిఎఫ్ ఆవిర్భవించి, 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కాకినాడ పిఆర్ కాలేజీ ప్రాంగణంలో వచ్చేనెల 5 నుంచి 8వరకు నిర్వహించనున్న యుటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ శ్రీకాకుళం నుంచి ప్రారంభమైన ప్రచార యాత్ర శని వారం విశాఖ జిల్లా తగరపువలస చేరుకుంది. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న యుటిఎఫ్ ప్రతినిధులకు స్థానిక యూనియన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ జెండాను రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రచార యాత్ర ప్రాధాన్యతను వివరించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్‌సి, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.పైడిరాజు, సహాధ్యక్షులు రొంగలి ఉమాదేవి, ఎన్.ప్రభాకర్, కోశాధికారి కె రాంబాబు, సీనియర్ నాయకులు టి.అప్పారావు, ఎస్ఎస్ నాగమణి, వైఆర్‌కె ప్రసాద్, జిల్లా కార్యదర్శులు ఉప్పాడ రాము, టి జగన్, మహమ్మద్ రిజ్వాన్ పాల్గొన్నారు.ముందుగా స్థానిక జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ రాష్ట్ర, స్థానిక నాయకులు, ప్రచారయాత్రలో పాల్గొన్న ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తగరపువలస నుంచి ఆనందపురం, చంద్రంపాలెం మీదుగా ఎన్ఎడి, గాజువాక, కూర్మన్న పాలెం ప్రాంతాల్లో ప్రచార యాత్ర ఉత్సాహపూరితంగా సాగింది

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మోహనరావు

సైన్స్ ఎగ్జిబిషన్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఎపి పాఠశాల విద్య, సమగ్రశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఈ నెల 30 నుంచి వచ్చేనెల 3 వరకు ఆరిలోవ, తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే పాఠశాల, మండల, జిల్లాస్థాయి జనరల్ సైన్స్‌ఫెయిర్, బుక్‌ఫెయిర్, క్విజ్ పోటీలను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. శనివారం ఆరిలోవ తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా, మండల విద్యాశాఖాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 30న పాఠశాల, 31న మండల, జనవరి 3న జిల్లా స్థాయి పోటీలు నిర్దేశిత పాఠశాలల్లో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు.

శిశు మరణాల నియంత్రణలో పిడియాట్రిక్ సర్జన్లదే కీలకపాత్ర

క్లిష్టమైన ఆపరేషన్ జరిగిన చిన్నారులకు రెయిన్‌బో వైద్యుల సత్కారం

ప్రజాశక్తి - ఆరిలోవ : శిశు మరణాల రేటు తగ్గించడంలో పిడియాట్రిక్ సర్జన్ల పాత్ర చాలా కీలకమని రెయిన్‌బో ఆసుపత్రి పిడియాట్రిక్ సర్జన్ల వైద్యబృందం తెలిపింది. జాతీయ పిల్లల శస్త్రచికిత్స దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరిలోవ హెల్త్‌సిటీ రెయిన్‌బో ఆసుపత్రిలో శనివారం క్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయించుకొని విజయం సాధించిన చిన్నారులను ఘనంగా సత్కరించారు.. ఈ ఏడాది రెయిన్ బో ఆసుపత్రిలో పుట్టుకతో వచ్చిన సంక్లిష్టమైన లోపాలను శస్త్రచికిత్సల ద్వారా విజయవంతంగా సవరించిన 15 మంది చిన్నారులను, తల్లిదండ్రులను రెయిన్‌బో పిడియాట్రిక్ సర్జన్ల వైద్యబృంద అభినందించింది.

ఈ సందర్భంగా రెయిన్‌బో పిడియాట్రిక్ యూరాలజీ స్పెషలిస్ట్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ హిమజ రావి మాట్లాడుతూ భారతదేశంలో పుట్టుకతో సంభవించే లోపాలను కారణంగా శిశు మరణాల రేటు 10 నుంచి 20 శాతం ఉన్నట్టు పరిశోధనలు వెల్లడిస్తున్నాయన్నారు. శిశు మరణాల రేటును తగ్గించడంలో పిడియాట్రిక్ సర్జన్లు పాత్ర కీలకమన్నారు. ఇటీవల కాలంలో పిల్లల్లో మూత్ర సంబంధిత వ్యాధులు ఎక్కువగా ఉంటున్నాయని, వీటిపై ప్రజల్లో అవగాహన అవసరమన్నారు. పుట్టుకతో పిల్లలలో మూత్ర విసర్జన సమస్యలుంటే సంబంధిత వైద్యులను తప్పక సంప్రదించాలన్నారు. రెయిన్‌బో ఆసుపత్రిలో 27 వారాలు నిండకుండా జన్మించిన ప్రిమెచ్యూర్ బేబీకి పేగులోని రంధ్రాలకు క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రతిభావంతులైన వైద్యనిపుణులు ఎల్లప్పుడూ రెయిన్‌బో ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రీకాంత్, యశ్వంత్, డాక్టర్ సతీష్ పాల్గొన్నారు

రైఫిల్ షూటింగ్‌లో మనోజ్ఞ ప్రతిభ

9**ప్రజాశక్తి -తగరపువలస:** ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రైఫిల్‌షూటింగ్ పోటీల్లో తమ కాలేజీ ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థినిమెట్ట శ్రీముఖ రజిని మనోజ్ఞ మంచి ప్రతిభ కనబరిచి అంతర విశ్వవిద్యాలయాల జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని సంగివలస ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఆర్‌గున్నాజీ శనివారం తెలిపారు

వచ్చేనెల 8 నుంచి 18 వరకు చండీగఢ్ పంజాబ్ యూనివర్సిటీ ఆవరణలో ఆలిండియా అంతర విశ్వ విద్యాలయాల ఛాంపియన్ షిప్ పోటీలు జరగనున్నాయి. 10 మీటర్ల ఎయిర్ ఫిస్టల్ విభాగంలో పోటీలకు ఎంపికైన శ్రీముఖ రజిని మనోజ్ఞను కళాశాల డీన్ డాక్టర్ పివి సుధాకర్, ఎఒ పి శివప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ గున్నాజీ అభినందించారు